ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ

# బడ్జెట్ ఫలితాలు
# 2022-23
# డిమాండ్ నెం. XXXIX


**బుగ్గన రాజేంద్రనాథ్**

సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ

# బడ్జెట్ ఫలితాలు

# 2022-23

# డిమాండ్ నెం. XXXIX

**బుగ్గన రాజేంద్రనాథ్**

సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి

విషయ సూచిక


| క్ర.సం. | వివరాలు | పేజి నెం. |
|---|---|---|
| 1. | కార్యనిర్వాహక సారాంశము | 3 – 4 |
| 2. | 1వ అధ్యాయము – శాఖ యొక్క కార్యక్రమాలు మరియు విధులు | 5 – 16 |
| 3. | 2వ అధ్యాయము – నిర్వహణ | 17 – 21 |
| 4. | 3వ అధ్యాయము – ఆర్థిక సమీక్ష | 22 – 28 |

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ

## బడ్జెట్ ఫలితాలు 2022-23

### కార్యనిర్వాహక సారాంశము

2022-23 ఫలితాల బడ్జెట్లు ఆర్థిక కేటాయింపులు భౌతిక వివరాలను విస్తారంగా తెలియజేస్తుంది. 2020-21 వాస్తవ ఆర్థిక నిర్వహణలను, 2021-22లలో నిర్వహణను, 2022-23 సంవత్సరానికి లక్ష్యాలను తెలియజేస్తుంది. బడ్జెట్ ఫలితాలలో మూడు (3) అధ్యాయాలు ఉన్నాయి. వాటి సంక్షిప్త వివరాలను ఈ క్రింది పేరాలో ఇవ్వడమైనది.

**పరిచయం:**

9.5.97 తేదీ గల జి.ఓ. (స్పెషల్-ఎ) శాఖ ఆర్.టి.నెం. 2125 జి.ఓ. ద్వారా ఆర్థిక, (ప్రణాళికా విభాగం) శాఖలో భాగంగా సమాచార సాంకేతిక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 2000, సెప్టెంబరులో సమాచార, సాంకేతిక పరిజ్ఞాన, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖకు స్వతంత్ర ప్రతిపత్తిని కలిగించటం జరిగింది. ఈ శాఖ క్రింద ఎ.పి. టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (ఎ.పి.టి.ఎస్.) అనే ప్రభుత్వ రంగ సంస్థ మరియు రిజిస్టర్ చేయబడిన సంస్థలు 6, అవి (1) సొసైటీ ఫర్ ఎ.పి.నెట్ వర్క్ (శాప్ నెట్), (2) ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి, (3) ఇ-ప్రగతి అథారిటి, (4) ఎ.పి. ఎలక్ట్రానిక్స్ & ఐ.టి. ఏజెన్సీ (ఎపిఇఐటిఎ), (5) ఎ.పి. ఇన్నోవేషన్ సొసైటీ (ఎపిఐఎస్), (6) ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎపియస్ఏసి).

సమాచార, సాంకేతిక కమ్యూనికేషన్ల శాఖ, ఐ.టి. ఎలక్ట్రానికి రంగం కోసం విధాన రూపకల్పనలో ఇ-పరిపాలన, సిద్ధాంతీకరించటంలో, వాటిని అమలు పరచడంలో చొరవ తీసుకోవడం, ప్రమాణాలను రూపొందించి పాటించడంలో ఐ.టి/ఐటిఇఎస్ & ఎలక్ట్రానిక్ రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం క్రియాశీల చర్యల ద్వారా ఈ రంగాలలో వృద్ధికి వీలుకల్పించడం మరియు పటిష్టమైన ప్రసారాన్ని అందించడంలో చొరవ చూపుతూ రాష్ట్రానికి వెన్నెముకగా కీలకమైన పాత్ర పోషిస్తుంది.

తదుపరి, శాఖ వివిధ సంఘాల ద్వారా అనేక అభివఅద్ధి కార్యకలాపాలను కూడా చేపట్టింది. ఇందులో ఐటి ప్రాజెక్టు అభివృద్ధి, ఇతర వినియోగ శాఖలకు నిర్వహణ మరియు మద్దతు, స్టార్టప్ మరియు పారిశ్రామిక కార్యకలాపాల ప్రోత్సాహం కోసం చొరవ, శాఖల కార్యకలాపాల సమర్థతను మెరుగుపరచడానికి సంబంధించిన వినూత్న అప్లికేషన్ల అభివృద్ధి, సిటిజన్ సర్వీసులు, విద్యార్థుల కోసం శిక్షణ, ఉద్యోగాల కార్యకలాపాలు, ఉద్యోగార్హత మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు మరి కొన్ని కార్యకలాపాలు చేరి వుంటాయి.

**లక్ష్యం:**

పౌరులందరికి ఐ.టి. ప్రయోజనాలను లభ్యంగా ఉండేటట్లు చూడడం. అన్ని రంగాలలో ఐ.టి. పెరుగుదలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రంలో ఐ.టి/ఐ.టి.ఇ.ఎస్. మరియు ఎలక్ట్రానిక్ తయారీ యూనిట్లను నెలకొల్పేందుకు వీలు కల్పించే అనేక చర్యలను ప్రభుత్వం చేపడుతుంది. తద్వారా ఐ.టి. ఎగుమతులు, ఐ.టి. పెట్టుబడులలో ముమ్మర అభివృద్ధి ద్వారా ఆర్థికాభివృద్ధి, నూతన ఉపాధి అవకాశాలను కల్పించడానికి వీలు కలుగుతుంది. అంతేకాకుండా. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్‌ల తయారీ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచి, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుంది.

**కార్యకలాపాలు:**

- ఐ.టి./ఐ.టి.ఇ.ఎస్./ఐ.టి.ఇన్ఫ్రాస్ట్రక్చర్/జి.ఐ.సి.లు/ఎలక్ట్రానిక్స్/కృత్రిమ మేధస్సు/క్లౌడ్ హబ్ సైబర్ సెక్యూరిటీ విధాన రూపకల్పన
- ప్రీఫరెన్షియల్ మార్కెట్ యాక్సెస్ పాలసీతో ప్రభుత్వ సాఫ్ట్ వేర్/ హార్డ్ వేర్/ సేవల కోసం ప్రొక్యూర్మెంట్ మార్గదర్శకాలు
- ఐ.టి. ప్రమోషన్, ఐ.టి. రోడ్ షోస్, నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్స్, నాస్కామ్, సి.ఐ.ఐ. భాగస్వామ్య సదస్సులతో సమన్వయ సమావేశాలతో అభివృద్ధి పరచుట

- హార్డ్ వేర్, కమ్యూనికేషన్స్, ఫిన్ టెక్, ఐ.టి.ఈ.ఎస్. మరియు స్టార్ట్ అప్ కంపెనీలతో సహా ఐ.టి. కంపెనీలకు ప్రోత్సహాకాలు అందించడం.
- ఐ.టి. ఎలక్ట్రానిక్స్, ఐ.ఓ.టి. ప్రోత్సాహాకం రాష్ట్ర నలుమూలలకు విస్తరింపచేయడం
- రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో ఐ.టి./ఎలక్ట్రానిక్ లేఔట్ల రూపకల్పన చేయటం
- ఎలక్ట్రానిక్ ఉత్పత్తి క్లస్టర్లను ప్రోత్సాహించడం (ఇ.యం.సి.లు)
- కాన్సెప్ట్ సిటీలను ఏర్పాటుచేయడం.
- "బూట్-అప్, స్టార్ట్ అప్‌ల మరియు స్కిల్-అప్" నమూనాలో ఐ.టి. కంపెనీలను ఎర్పాటు చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఒక వ్యవస్థాపకున్ని ప్రోత్సహించడం.
- ఇంక్యూబేషన్ మరియు స్టార్ట్ అప్‌ల ప్రారంభాలు కోసం ఎక్సలెన్స్ సెంటర్స్ (సి.ఓ.ఇ.) లను ప్రోత్సహించడం
- ఇంక్యూబేషన్ టవర్స్ ఫర్ స్టార్ట్ అప్స్, ఫస్ట్ జనరేషన్ టెక్నో కార్ట్ ఎంటర్ ప్రెన్యూర్స్ అండ్ యం.యస్.యం.ఇ.లను ఏర్పాటు చేయడం.
- ఐ.టి.ఆర్కిటెక్చర్ శాప్ నెట్ కెయాబ్యాండ్ ప్రాజెక్ట్ యొక్క రూపకల్పన మరియు అమలు చేయటం.
- ఇ-ఆఫీసు, కోర్ డాష్ బోర్డ్, మొదలైన ఇ-ప్రొక్యూర్‌మెంట్, ఇ-గవర్నెన్స్ ప్రాజెక్టులు
- బిజినెస్ ఇంటలిజెన్స్ మరియు డాటా ఎనలిటిక్స్ కోసం మానవ వనరుల కేటాయింపు
- ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు అంటే ఎ.పిఎస్.డబ్ల్యు.ఎ.ఎన్./ఎ.పి.ఎస్.డి.డబ్ల్యుఎఎన్, ఎ.పి.ఎస్.సి.ఎన్., వీడియో కాన్ఫరెన్సింగ్ ఎక్విప్మెంట్, ఎవాల్యూషన్ ఆఫ్ స్టాండర్డ్స్
- ఎ.పి. ఆన్ లైన్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మధ్య జాయింట్ వెంచర్)
- ఎ.పి. స్టేట్ పోర్టల్ (రాష్ట్ర అధికారిక పోర్టల్), జిల్లా పోర్టల్స్
- ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్ వేర్ ఉత్పాదక రంగానికి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు
- విద్యావంతులైన యువతకు ఉద్యోగ అవకాశాలను అందించటానికి మెగా ఉద్యోగ మేళాలను నిర్వహించడం
- డొమైన్ జ్ఞానం, మృదువైన నైపుణ్యాలు మొదలైన వాటిలో సాఫ్ట్ వేర్ శిక్షణలను అందించటం ద్వారా సామర్థ్య పెంపుదల కార్యకలాపాలు
- యువ మనస్సుల్లో ఆవిష్కరణను ప్రోత్సహించే కార్యక్రమాలు
- స్టార్టప్‌లలో వినూత్న పరిష్కారాలను మరియు ఆధునిక పరిశ్రమ 4.0 టెక్నాలజీలను ప్రోత్సహించటం శాఖలన్నింటిలో సైబర్ సెక్యూరిటి చర్యలను అమలు చేయుట

### అధ్యాయం - 1

## ఐటి, ఇ & సి శాఖ యొక్క సమాచారం

**పరిచయం:**

సమాచార సాంకేతిక పరిజ్ఞానం పౌరుల జీవితాన్ని సౌకర్యవంతంగా మరియు ఇబ్బంది లేకుండా చేయడానికి ఒక సాధనంగా గుర్తించబడింది. (i) ఐటి & ఎలక్ట్రానిక్ రంగంలో విధాన రూపకల్పన, (ii) వివిధ ఇ-గవర్నెన్స్ కార్యక్రమాలను సంభావితం చేయడం మరియు అమలు చేయడం, (iii) సమ్మతి కోసం ప్రమాణాలను నిర్దేశించడం (iv) క్రియాశీల చర్యల ద్వారా ఐటి/ఐటిఇఎస్, ఎలక్ట్రానిక్స్, ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఫిన్‌టి, యానిమేషన్, గేమింగ్ & డిజిటల్ ఎంటర్టైన్మెంట్ రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం (v) రాష్ట్రంలో తమ కార్యకలాపాలను రూపొందించడానికి ఐటి కంపెనీలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం (vi) రాష్ట్రంలో ఐటి ప్రయోజనాలు చివరి మైలు విస్తరణను నిర్ధారించుట (vii) రాష్ట్రంలో బలమైన వెన్నెముక గల ప్రసార వ్యవస్థను అందించడం (viii) ఐటి /ఐటిఇఎస్ మరియు ఎలక్ట్రానిక్స్ ఉపాధి కొరకు సామర్థ్యం పెంపు (ix) వినూత్న సాంకేతిక పరిజ్ఞానం. మరియు ఉత్పత్తులను అమలు చేయుట. (x) ఇంక్యూబేషన్ సెంటర్స్ మరియు యాక్సిలరేటర్లను అభివృద్ధి చేయుట (xi) దేశీయ మరియు అంతర్జాతీయ ప్రదర్శనలను నిర్వహించడం మరియు పాల్గొనడంలో ఐటి, ఇ అండ్ పి విభాగం కీలక పాత్ర పోషిస్తుంది.

**లక్ష్యం మరియు దృష్టి**

"ఆంధ్రప్రదేశ్ ప్రపంచ పలుకుబడి గల జ్ఞాన సమాజంగా అభివృద్ధి చేయడం, పౌరుల జీవన ప్రమాణాలను పెంచడం, అధిక-నాణ్యత విద్య మరియు ఆరోగ్య సంరక్షణ ద్వారా, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలలో ఉత్పాదకత పెంచడం, ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా మరియు డిజిటల్ పరిపాలనను అందించడం ద్వారా అవసరమైన ఉపాధి సామర్థ్యాన్ని సృష్టించడం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దార్శనికత.

పౌరులకు సమాచారం మరియు సేవలకు సురక్షితమైన మార్గంలో పొందటానికి మరియు మెరుగైన, సమర్ధవంతమైన, పారదర్శక మరియు ప్రతిస్పందించే సేవలను అందించడానికి, ఇన్ఫర్మేషన్ & కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) టూల్స్ ను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇ-గవర్నెన్స్ కార్యక్రమాలను ప్రారంభించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఐటి రంగం యొక్క గణనీయమైన సహకారాన్ని పరిశీలిస్తే.. ఐటి, ఐటిఇఎస్ మరియు ఎలక్ట్రానిక్స్ & ఐఒటి విభాగాల స్థాపనకు ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది.

**సంస్థ**

ప్రమోషన్, కమ్యూనికేషన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్,ఇ-గవర్నెన్స్, హెచ్ ఆర్‌డి మరియు అడ్మినిస్ట్రేషన్ అనేవి ఐటి, అండ్ డిపార్ట్మెంట్ యొక్క వివిధ విభాగాలు. ఈ శాఖ ఒక ముఖ్య కార్యదర్శితో పాటు సీనియర్ మరియు మధ్య స్థాయి అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాల నుండి నియమించబడినవారు లేదా ఓపెన్ మార్కెట్ నుండి తీసుకోబడినవారి సహకారంతో పనిచేస్తోంది.

ఇతర సెక్రటేరియట్ డిపార్ట్‌మెంట్ల మాదిరిగా కాకుండా, ఈ శాఖ ఒక సరళ నిర్మాణాన్ని కలిగి ఉండి, వ్యక్తిగత అధికారులు వారి సంబంధిత భాగాలు / ప్రాజెక్టులను నిర్వహిస్తారు.

**విధులు**

పైన వివరించిన లక్ష్యాలను సాధించడానికి ఐటి, ఇ అండ్ సి శాఖ ఈ క్రింది విధులను నిర్వర్తిస్తుంది.

- పరిశ్రమ అభివృద్ధి: ఐటి, ఐటి.ఇ.ఎస్. ఎలక్ట్రానిక్స్ మరియు పరిశ్రమ 4.0 సాంకేతికలు
- **ఇ-గవర్నెన్స్**
  - పౌర సేవలు
  - ప్రభుత్వంలో సామర్ధ్యాన్ని పారదర్శకతను పెంచడానికి ఐటిని సమర్ధవంతంగా వినియోగించడం.

- ఐటి అండ్ కమ్యూనికేషను మౌలిక సదుపాయాలు
  - అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కమ్యూనికేషన్ నెట్ వర్క్ ను ఏర్పాటు చేయడం.
  - ఇ-గవర్నెన్స్ చర్యల అమలుకు విజయవంతం చేయడంతోపాటు ఐటి పరిశ్రమాభివృద్ధిని సుస్థిరం చేయడానికి, గణనీయంగా పెంపొందించడానికి తగిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం.
- మానవ వనరులు
  - ఐటి పరిశ్రమను గణనీయంగా పెంపొందించడానికి అత్యంత నాణ్యమైన సాఫ్ట్ వేర్ సిబ్బంది, ఇతర మానవ వనరులను కల్పించడం,
  - ఇ-గవర్నెన్స్ ప్రాజెక్టులను సమర్ధవంతంగా అమలుపరచడానికి వివిధ స్థాయిలోని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు శిక్షణను నిర్వహించడం.

**1. ఐటి అభివఅద్ధి కార్యకలాపాలు:**

ఆంధ్రప్రదేశ్ పౌరుల కోసం స్థానిక ఉపాధికల్పన నిమిత్తం ప్రాధాన్యతా రంగాలుగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాలతోపాటు ఇన్ఫర్మేషన్‌టెక్నాలజి (ఐటి) మరియు ఐటి ఆధారిత సర్వీసులు (ఐటిఇఎస్)ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (జీఓఏపి) గుర్తించింది. ఈ మేరకు, ఐటి /ఐటిఇఎస్ మరియు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల కోసం ప్రాధాన్యత పెట్టుబడి గమ్యస్థానంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు శాఖ అనే కార్యక్రమలను చేపట్టింది.

దీనిని చేపట్టే నిమిత్తం, రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో అత్యాధునిక మౌలిక సదుపాయాలను రాష్ట్రం అభివృద్ధి చేస్తున్నది.

ఈ క్రింది ప్రధాన విధులను నిర్వర్తించే భాధ్యతను ఐటి, ఇ అండ్ సి శాఖకు అప్పగించారు:

i. ఐసిటి మరియు ఎలక్ట్రానిక్ వ్యవస్థ, రూపకల్పన & ఉత్పత్తి (ఇఎస్‌డిఎం) రంగాలలో అభివృద్ధి పెట్టుబడి.

ii. గుర్తించబడిన అన్ని ప్రధాన ప్రాంతాలలో (విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, తిరుపతి, అనంతపురం మొదలైనవి) ఐటి / ఐటిఇఎస్, ఎలక్ట్రానిక్స్, ఐఒటి, ఇఎస్‌డియం మరియు ఫిన్‌టెక్‌ల అభివృద్ధి ద్వారా విద్యావంతులైన యువతకు ఉపాధి కల్పించడం, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ రంగాలలో దేశీయ మరియు ఎగుమతి టర్నోవర్ల ద్వారా స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిని (జిఎస్‌డిపి) పెంచుతుందని, రాష్ట్ర మొత్తం మరియు సమతుల్య సామాజిక-ఆర్థిక అభివృద్ధిని నిర్ధారిస్తుందని భావించడమయింది.

iii. ఐటి పాలసీ, ఎలక్ట్రానిక్స్ పాలసీల ప్రకారం సబ్సిడీల పరిపాలన

iv. పరిశ్రమకు వ్యాపార అవకాశాలను అందించడం మరియు ఐటి & ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో రాష్ట్రం యొక్క మెరుగైన దృశ్యమానత కోసం ఎగ్జిబిషన్స్, రోడ్ షోలు & సమావేశాలను నిర్వహించడం మరియు పాల్గొనడం ద్వారా రాబోయే పెట్టుబడిదారులకు అవకాశాలను ప్రదర్శించడం.

ఐటిఇ & సి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు మరియు ఏజెన్సీల సహకారంతో పరిశ్రమలకు సంబంధించి మహమ్మారి ప్రభావాలను తగ్గించేందుకు అనేక చర్యలు చేపట్టి, రాష్ట్ర పురోగతికి అనుగుణంగా వినూత్న మరియు పెట్టుబడి / స్నేహపూర్వక వాతావరణాన్ని తెచ్చేందుకు ఈ సంస్కరణలు మరియు ప్రతిపాదిత కార్యకలాపాలను యోచిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుతం వర్క్ ఫ్రం హోమ్‌టౌన్ (డబ్ల్యుఎఫ్‌హెచ్‌టి) ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని బ్యాండ్ విడ్త్ మరియు సైబర్ సెక్యూరిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మద్దతుతో కోవర్కింగ్ ప్రదేశాల ఏర్పాటును ప్రారంభించింది. ఏపి ఎలక్ట్రానిక్స్ & ఐటి, ఐటిఇ & సి శాఖ, ఐటి ఏజన్సీ వాటి అభివృద్ధి మరియు సదుపాయంతో కూడా సహాయపడుతుంది.

కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివఅద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల సహాయ మంత్రి సమక్షంలో విశాఖపట్నంలో ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం సెటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఐటి ఇ & సి శాఖ ప్రారంభించింది డిస్రప్టివ్ ఇన్నోవేషన్, ప్రత్యేకించిన టెక్నాలజీల సామర్థ్యాలు, రిసర్చ్ కార్యకలాపాలు (వ్యాపార, విద్యాపరమైన), పున:వినియోగించే పరిష్కారాల స్టాక్ / లైబ్రరీలను ఏర్పాటు చేయడం/ అభివృద్ధి చేయడం, ఒక కల్పన లీడరను వుంచడం, మానవ మూలధనాన్ని అభివృద్ధి చేయడానికి తగిన ప్రోత్సాహాన్ని ఇవ్వడమే సిఒఇ ఉద్దేశ్యంగా వుంది.

**2022-23 సంవత్సరానికి రూ.80,00.00 లక్షల మొత్తం బడ్జెటు వ్యయాన్ని కేటాయించడమయింది. ఇందులో, ఐటి మౌలిక సదుపాయాలకు రూ.20,00.00 లక్షలు, ప్రోత్సాహకాలకు రూ. 60,00.00 లక్షలుగా వుంది.**

## 2. కమ్యూనికేషన్స్:

### 2.1. కమ్యూనికేషన్స్ నెట్వర్క్ (ఎపిస్వాన్ / ఎపిఎస్డివాన్):

సచివాలయం, జిల్లా కలెక్టరేట్లు, మండల ప్రధాన కార్యస్థానాలు మున్నగు వాటిని అనుసంధానిస్తూ రాష్ట్రమంతట డేటా, వీడియో కమ్యూనికేషన్స్‌కి నెట్‌వర్క్ వెన్నపూసగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్త ప్రాంత నెట్‌వర్క్ (ఎపిస్వాన్), 26/11/2010 తేదీ నుండి ప్రాజెక్ట్ గో లైన్‌ను ప్రకటించడమయింది. వెర్టికల్ కనెక్టివిటిలో, డిహెచక్యూలకు బిఎస్ఎన్ఎల్, ఎస్కెఎన్ నుండి (34 యంబిపిఎస్) రిడండెంట్ పాయింట్-టు-పాయింట్ అనుసంధానలు ఎపిస్కాన్ కలిగి వుంది. '8 ఎంబిపిఎస్ తో డిహెచ్క్యులన్నియు వాటి సంబంధిత మండల ప్రధాన కార్యస్థానాలకు (ఎంహెచ్‌క్యులు) అనుసంధానించడమయింది. ప్రస్తుతం, రాష్ట్రమంతట స్వాన్‌లో 2164 హరిజంటల్ కార్యాలయాల కంటే ఎక్కువ వున్నాయి. ఎపిస్వాన్ ఎస్‌హెచ్‌క్యూల వద్ద కూడా ఎన్‌కెఎన్ /1 జిబిపిఎస్ ఇంటర్‌నెట్ లింక్ ముగించబడింది. మెరుగైన నెట్‌వర్క్ లభ్యత, కనెక్టివిటీను సమకూర్చడానికి ఎపిస్వాన్ నుండి ఎసిసాఫ్ట్ వేర్ నిర్వచించిన డబ్ల్యుఎఎన్ (ఎపిఎస్డివాన్) స్థాయి పెంపు, ఎస్‌హెచ్‌క్యూ, ఎస్‌డిసి డిహెచ్‌క్యూలు, ఎంహెచ్‌క్యూలు, హెచ్‌ఒడిలు (689 స్థలాలు)కు బ్యాండ్‌విడ్త్‌లను ఐటిఇ & సి శాఖ ప్రతిపాదించింది. తదనుసారంగా ఎపిటిఎస్ టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, ఎపిఎస్డివాస్, బ్యాండ్ విడ్త్ సర్వీసు ప్రొవైడర్ (ఎంపిఎల్ఎస్) అయిన ఎల్1 బిడ్డర్లుతో కంట్రాక్టు కుదుర్చుకోవడమయింది. ఎపిఎస్‌డిఎస్ సర్వీస్ ప్రొవైడర్ ఎపిఎస్‌డిఎస్ మౌలిక సదుపాయాలను అందించి కంట్రాక్ట్ ఒప్పందం ప్రకారం వనరులను నియోగించడమయింది. 1/5/2021 తేదీ నుండి ఎపిఎస్డివాన్ ప్రాజెక్ట్ గో-లైవ్‌గా ప్రకటించబడింది, ఎపిఎస్డివాన్ కనెక్టివిటీకి సంబంధించి, ఎస్‌హెచ్‌క్యూ, ఎస్‌డిసి వద్ద 1 జిబిపిఎస్ ప్రాథమిక బ్యాండ్‌విడ్త్‌ను, డిహెచ్‌క్యూల వద్ద 100 ఎంబిపిఎస్, హెచ్ఒడిల వద్ద 50 ఎంబిపిఎస్ ఎంహెచ్‌క్యూల వద్ద 20 ఎంబిపిఎస్ స్థాయిని ఎపిఎసిడివాన్ బ్యాండ్ విడ్త్ సర్వీస్ ప్రొవైడర్ పెంచడం జరిగింది, 1/6/2021 నుండి ఎపిఎస్డివాన్ బ్యాండ్‌విడ్త్ సర్వీస్ ప్రొవైడర్ గో-లైన్‌ను ప్రకటించింది, ఎపిఎస్డివాన్ కోసం రిడండెంట్ మాధ్యమిక బ్యాండ్ విడ్త్ (ఎంపిఎల్ఎస్/ ఇఎల్ఎల్) బ్రాడ్ బ్యాండ్) లింక్ ఏర్పాటు, హరిజంటల్ కార్యాలయాల అనుసంధానం కొనసాగుతున్నది.

### 2.2. విడియో కాన్ఫరెన్స్ సౌకర్యం (విసిఎఫ్):

ఒఎఫ్‌సి టెక్నాలజీతో ఎపి అంతట అన్ని మండల ప్రధాన కార్యస్థానాలకు (ఎంహెచ్‌క్యూలు) వద్ద రెండు వైపుల వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాన్ని ఎపి హై డెఫనిషన్ (హెచ్‌కి) వీడియో కాన్ఫరెన్సింగ్ వ్యవస్థ అందిస్తుంది. హెచ్‌డి వీడియో కాన్ఫరెన్సు ప్రాజెక్ట్ 9/12/ 2013 నుండి నిర్వహణలో వున్నది. ఇది స్టూడియో ఆధారిత విడియో కాన్ఫిరెన్సింగ్ పరికరాలతో హెచ్‌డి డిస్‌ప్లే కలిగి 13 డిహెచ్‌క్యూలు, 654 ఎంహెచ్‌క్యూలు అన్నింటికి ఇటిఇ & సి శాఖ ఏర్పాటు చేసిన ఎస్‌హెచ్‌క్యూలను అభ్యంతరంగా వుండి 49 ఆర్‌కెఒలు, 13 సిపిఒలు, 3 ఐటిడిఎల వద్ద పరికరాలను వినియోగించడమయింది. కలెక్టరేటు వద్ద ప్రతి జిల్లాలో ఎంసియును, తత్సమాన ఎంఆర్‌ఒలకు కార్పరెన్సు పరికరాలను సమకూర్చడమయింది. ఎస్‌హెచ్‌క్యూల వద్ద ఎంసియులు, గ్లోబల్ పోర్టల్‌ను డిహెచ్‌క్యూల వద్ద ఎంహెచ్‌క్యూలు, ఎంసియులన్నిటికి అనుసంధానాన్ని సమకుర్చడమయింది. ఎస్‌హెచ్‌క్యూలతో పాటుగా డిహెచ్‌క్యూల నుండి అనేక విధమైన వీడియో కాన్ఫరెన్సులు సాధ్యమవుతుంది. ఇంటర్ నెట్ ద్వారా వీడియోకాన్ఫరెన్సుకు ఏదేని మోబైల్/లాప్‌టాప్‌లను అనుసంధానించవచ్చును. ఈ ప్రాజెక్ట్‌లో రూమ్ ఆధారిత విసి, సాఫ్ట్‌వేర్ (యాప్) ఆధారత విసి అంటే రెండు రకాల విసి సర్వన్ సేవలు అందుబాటులో వుంటాలు. ఆన్-ప్రిమిసెస్ సాఫ్ట్‌వేర్ (యాప్) ఆధారిత విడియో ఏర్పాటుతో, 2000 మంది వినియోగదారులు వుండే ఏర్పాటు వుంటుంది. భారీ సమావేశాలు లేదా వెబినార్ల లైవ్ ప్రసారాన్ని సహకరిస్తుంది. విసి ఎఎంసి, ఎఫ్ఎం ప్రాజెక్ట్ నూతన ఆపరేటర్‌లను ఎపిటిఎన్ ఖరారు చేసి, విజయవంతమైన బిడ్డర్‌తో కాంట్రాక్టు కుదుర్చుకోవడంమయింది. 15/2/2021 నుండి ప్రాజెక్ట్ గో-లైవ్‌ను ప్రారంభించడమయింది.

**2022-23 సంవత్సరానికి రూ.22,24.40 లక్షల బడ్జెట్ వ్యయాన్ని కేటాయించడమయింది. ఇందులో ఇంటర్నెట్ ఛార్జీలు/ బ్రాడ్ బ్యాండ్ నిమిత్తం రూ.13,00.00 లక్షలు, ఎఎంసి చార్జీలు హర్డ్‌వేర్ కు రూ.90.00 లక్షలు ఇతర ప్రొఫెషనల్ సేవలకు రూ.3,34.40 లక్షలు, పరికరాలు, యంత్రాల కొనుగోలు కోసం, వీడియో కాన్ఫెరెన్సు సౌకర్యాలకు ఎపిస్వాన్, ఎపిఎస్డివాన్ నిమిత్తం రూ.15,00.00 లక్షలను కేటాయించడమయింది.**

**3. ఐటి సదుపాయాలు**

**3.1. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డేటా సెంటర్ (ఎపిఎస్‌డిసి)**

IIవ దశ ప్రమాణాలను (99.75 శాతం) అమసరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నింటి ఐటి అవసరాలను తీర్చడానికి 2500 చ.అడుగుల సర్వీర్ ఫార్మ్ ప్రాంతంతో పాటుగా 9000 చ.అడుగుల నిర్మిత ప్రాంతంతో హైదరాబాద్, 'గచ్చిబౌళి వద్ద ఎన్ఇజిపి పథకం (కేంద్ర ప్రభుత్వం) క్రింద ఎపి రాష్ట్ర డేటా సెంటర్‌ను నిర్మించడమయింది. ఎపిఎస్‌డిసిని రెండు రాష్ట్రాలు వాడుకుంటున్నాయి. ఇది విద్యుత్తు మౌలిక సదుపాయాలు (ఎసి, యుపిఎస్, జనరేటర్లు మున్నగునవి), నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, భద్రత మౌలిక సదుపాయాలు, నిర్వహణ మౌలిక సదుపాయాలు, విసత్తు రికవరి ఏర్పాటు, కంప్యూటర్ మౌలిక సదుపాయాలు, నిల్వ సదుపాయాలు మున్నగువాటికి సహకరం అందిస్తుంది. హైదరాబాద్, ఎపిఎస్‌డిసి వద్ద ప్రస్తుతం వివిధ శాఖల 30 దరఖాస్తులు వున్నాయి.

ఎపి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత, మంగళగిరి వద్ద పై డేటా సెంటర్స్ వద్ద లీజు ప్రాతిపదికన డేటా సెంటర్ ఇటీయేతర మౌలిక సదుపాయాలు, నిర్వహణకు ఏర్పాటుకు ఎపి రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపిఎఫ్ఎఫ్ఎల్) ధరలను ఖరారు చేసింది. పై డేటా సెంటర్స్ వద్ద అమరావతి ఎపిఎస్‌డిసిని ఇటిఇ & సి శాఖ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ప్రారంభించిన దిగువ పేర్కొన్న ప్రధాన కార్యక్రమాల కోసం ఐటి మౌలిక సదుపోయాలను కేటాయించి ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి ఎపి రాష్ట్ర డేటా సెంటర్ (ఎపిఎస్‌డిసి) వద్ద విజయవంతంగా పని చేస్తున్నాయి. ఏర్పాటయిన కొన్ని అప్లికేషన్లు - గ్రామ వార్డు సచివాలయం, గ్రామ వాలెంటీర్, వైఎస్ఆర్ రైతు భరో, వైఎస్ఆర్ పెళ్లి కానుక, వైఎస్ఆర్ కంటి వెలుగు, స్పందన, నవశకం, జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద నవరత్నాలు ఇండ్ల స్థలాలు, ఇసుక విజయ నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థ (ఎమ్ఎస్ ఎంఎంఎసీ), ఇసుక వాహన ట్రాకింగ్ సోల్యూషన్ (ఎపివిటిఎస్), పాఠశాల మార్పు పర్యవేక్షణ వ్యవస్థ (ఎసిటీఎంఎస్), మాతా శిసు సంరక్షణ, రైతు భరోసా కేంద్రాలు, కోవిడ్-19 డాష్ బోర్డు అమరావతి ఎపిఎస్‌డిసి వద్ద 250 కి మించిన వివిధ శాఖలు వున్నాయి. ఎపిఎస్‌డిసి హైదరాబాద్ నుండి ఎపిఎస్‌డిసికి దరఖాస్తులు వలస కొనసాగుతున్నది. 12/12/2020 తేదీన మెసర్స్ ఎపిఎస్ఎఫ్ఎల్, మెసర్స్ పిఐడిసి, మధ్య కాంట్రాక్టు ముగిసినందున, మెసర్స్ పిఐడిసితో అనే నియమాలు, షరతులతో ఎపిటిఎస్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ప్రస్తుతం ఎపిటిఎస్ కాంట్రాక్టును పునరుద్ధరించడం జరిగింది, 12/12/2022 వరకు ఇది చెల్లుబాటు అవుతుంది.

**3.2. ఆంధ్రప్రదేశ్ సచివాలయ క్యాంపస్ ప్రాంత నెట్‌వర్క్ (ఎపిస్కాన్)**

ప్రతి భవనములో జి+1 అంతస్తు వున్నట్టి వెలగపూడి ఐజిసి వద్ద 6 భవనాలను అనుసందానిస్తూ ఎపి ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ సచివాలయ క్యాంపస్ ప్రాంత నెట్‌వర్క్ (ఎపిస్కాన్). ఎపిస్కాన్ అత్యంత భారీ క్యాంపస్ ప్రాంత నెట్‌వర్క్‌గా 5000 నొండి కంటే ఎక్కువ వాటిని డేటా కోసం నెట్‌వర్క్‌ను అనుసంధానించబడింది. స్టాక్ స్విచ్‌ల అందుబాటు వున్నట్టి ప్రతి అంతస్తులో రెండు హబ్ రూములు వున్నాయి. సిఎటిఎ యుటిపి కేబుల్ ద్వారా జాక్ ప్యానల్స్‌తో సంబంధిత అందుబాటు స్విచ్‌ల అప్‌లింక్‌లున్నాయి. భవన బట్వాడా స్విచ్‌లకు అనుసంధానించబడి ఒఎఫ్‌సిపై 20 జిబిఎఎస్‌తో ఏర్పరచబడివుంటాయి. ప్రతి భవనంలో, బట్వాడ స్విచ్‌ల అప్‌లింక్‌లన్నియు ఒఎఫ్‌సిపై 20 జిబిపిఎస్ వెన్నుపూస కేర్ స్విచ్‌లతో అనుసందానించబడుతాయి. క్యాంపస్ అంతట వైఫై ఇంటర్‌నెట్ అభ్యంతరంగా వుండి కేంద్రీకృత వైర్‌లేస్ కంట్రోలర్స్, ఎఎఎ సొల్యూషన్ కలిగి వుంటుంది. వైర్, వైర్‌లెస్ పరికరాల ద్వారా సర్వర్లు, వినియోగదారులకు 1 జిబిపిఎస్ షేర్డ్ ఇంటర్‌నెట్ లభ్యంగా వుంటుంది. ఐజిసి వెలగపూడి, ఎపి సంవాలయం, 3వ భవనం వద్ద నెట్‌వర్క్ ఆపరేటింగ్ కేంద్రం (ఎన్ఒసి) నెలకొని వుంటుంది. ఇక్కడ నుండి నెట్‌వర్క్ నిర్వహణ, పర్యవేక్షణను చేయడమవుతున్నది. ప్రస్తుత వెలగపూడి ఎపిస్కాన్, అమరావతి ఎపిఎస్‌డిసి కోసం సమీప డిఆర్ సైట్ గా వుంటుంది. ఇది ఎపిఎస్‌డిసి స్టేజింగ్ కార్యాకలపాలకు ఉద్దేశించింది. నూతన ఎఫ్ఎం&ఎఎంసి ప్రాజెక్ట్ టెండర్‌ను ఎపిటిఎస్ ఖరారు చేసి, 15/10/2020 తేదీ నుండి విజయవంతమైన బిడ్డరు ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది..

**2022-23 సంవత్సరానికి రూ.19,50.00 మొత్తం బడ్జెట్ వ్యయాన్ని ప్రతిపాదించడటమైంది. ఇందులో, ఎఎంసి హార్డ్‌వేర్ ఛార్జస్ నిమిత్తం రూ.5,00.00 లక్షలు, ఎఎంసి సాఫ్ట్‌వేర్ ఛార్జస్ నిమిత్తం రూ.4,50.00 లక్షలు, యంత్రాలు, పరికరాలకు రెవిన్యూ క్రింద రూ.2,00.00 లక్షలు, మూలధనం క్రింద యంత్రాలు, పరికరాల కొనుగోలు నిమిత్తం రూ.8,00.00 లక్షలు కేటాయించడమయింది.**

**ఎస్‌సి ఉపప్రణాళిక క్రింద మొత్తం బడ్జెట్ వ్యయం రూ.18,72.23 లక్షలు, ఇందులో రెవెన్యూ క్రింద ప్రొఫెషనల్ సేవలు నిత్తం రూ.22.83 లక్షలు, మూలధనం క్రింద యంత్రాలు, పరికరాల కొనుగోలు నిమిత్తం రూ.18,49.40 లక్షలు కేటాయించడమయింది.**

**ఎస్‌టి ఉపప్రణాళిక క్రింద మొత్తం బడ్జెట్ వ్యయం రూ.11,73.93 లక్షలు, ఇందులో రెవిన్యూ క్రింద సేవాధారిత ప్రొఫెషనల్ సర్వీసులు నిమత్తం రూ.1,17.33 లక్షలు, మూలధనం క్రింద యాంత్రాలు, పరికరాల కొనుగోలు నిమిత్తం రూ.10,56.60 లక్షలు కేటాయించడమయింది.**

## 4. ఇ-ప్రోక్యూర్‌మెంట్

ఇ-గవర్నెన్స్ కార్యక్రమములలో ప్రధానమైనదిగా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. డిమాండ్ సంఖ్యల నుండి సేకరణ, కాంట్రాక్టు నేలవేర్పు వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ, కొనుగోలు కార్యవిధానాలను ఆటోమేట్ చేస్తుంది. శాఖలలో ఎలక్ట్రానిక్ ప్రోక్యూర్‌మెంట్ అత్యుత్తమ పద్ధతులను ప్రవేశపెట్టడానికి ఐటి పరికరాలను వినియోగించడమే ఈ ప్రాజెక్ట్ మౌలిక లక్ష్యంగా వుంది. డిమాండ్ సంకలనం, ఇన్వెంటరీ వ్యయం తగ్గింపు, శాఖలలో స్థిర ప్రోక్యూర్‌మెంట్ కార్యవిధానాలు, ప్రోక్యూర్‌మెంట్ వ్యయ తగ్గింపు, పారదర్శకత, సమర్థ టెండరింగ్ ప్రక్రియ ఇ-ప్రోక్యూర్‌మెంట్ ప్రధాన లక్ష్యాలుగా వున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ శాఖలు, పిఎస్‌యులు, సొసైటీలు, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఇ- వేలంపాట (ఫార్వాడ్ ఆక్షన్ & రివర్స్ ఆక్షన్)ను సమకూర్చడానికి ప్రభుత్వం "కొనుగోలు" పోర్టల్ అమలు చేసింది.

2020-21 ఆర్థిక సంవత్సరంలో, రూ.66,422.57 కోట్ల అంచనా విలువలలో ఇ-ప్రోక్యూర్‌మెంట్ వ్యవస్థ 61,194 టెండర్లను ప్రాసెస్ చేసింది. ఈ లావాదేవీలు 1/4/2020 నుండి 3/3/ 2021 మధ్య ముద్రించడమయింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో (2022) మార్చి 15 వ తేదీ వరకు), రూ.80,034.47 కోట్ల అంచనా విలువతో ఇ-ప్రోక్యూర్‌మెంట్ వ్యవస్థ 91,166 టెండర్లను ప్రాసెస్ చేసింది. ఈ లావాదేవీలు 1/4/ 2020 నుండి 15/3/2022 (ఇప్పటివరకు) ముద్రించడం జరిగింది.

## 5. ఇ-గవర్నెన్స్ :

### 5.1. ఇ- ఆఫీస్:

ఇ-గవర్నెన్స్ కార్యక్రమాలను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఒక అగ్రగామి రాష్ట్రంగా వుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు కాగితం రహిత పరిపాలన యుగంలోకి ఇ-ఆఫీస్ ఒక ముందడుగు, ఒక సమర్థవంతమైన ఎలక్ట్రానిక్ వ్యవస్థతో ఫైళ్లు, డాక్యుమెంట్ల ప్రస్తుత మానవ ప్రమేయం నిర్వహణ స్థానే ఇది ఒక డిజిటల్ వర్క్ ప్లేస్ సోల్యూషన్. ఎపి సచివాలయ అన్ని శాఖలలో 13 జిల్లాలలో, 83 శాఖాధిపతి కార్యాలయాలు/ 180 ఎఒలు/ఎస్‌యులు అన్నియు ఇ-ఆఫీన్ ను అమలు చేస్తున్నాయి. ఐటిఇ & సి శాఖ ప్రాజెక్ట్ ను విజయవంతంగా అమలు చేసి, గ్రామ పంచాయతి స్థాయికి జిల్లాలలో 1355 శాఖలకు విస్తరించడమయింది. ఇప్పటివరకు, 2016 నుండి ఈ రోజు వరకు 77,17,572 ఇ-ఫైళ్లను (క్రీయాశీలక వినియోగదారులు - 105000) రాష్ట్ర, జిల్లా స్థాయిలో రూపొందించడమయింది. దిగువ పేర్కొన్న కార్యకలాపాల వివరాలను ఏర్పాటుకానున్న జిల్లాలో ఇ-ఆఫీస్ సేవలను విస్తరించడానికి అవసరమైన చర్యలను చేపట్టింది.

ఎ. డిజిటల్ సంతకల సర్టిఫికెట్ టోకెన్లు

బి. ఇ-సంతకం సేవలు

సి. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో మానవ వనరులు సహాయం

### 5.2. ఎయుఎ/కెయుఎ సేవలు & ఎఎస్ఎ/కెఎస్ఎ సేవలు:

ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలు - నవరత్నాల అమలు -ఆధార్ ఆధారిత ధృవీకరణను సమకూర్చడానికి -ఎయులు/కెయుఎ (యుజర్ ఏజెన్సీ అథెంటికేషన్ / కెవైసి వినియోగదారు ఏజెన్సీ) సేవలు ఇ-కెవైసి సేవలు, కాలానుగుణంగా యుఐడిఎఐ నిర్దిష్ట పరిచిన ప్రమాణాల అనుసరణలో యుడిఎఐ కేంద్ర గుర్తింపుల డేటా రిపోసిటరీ (సిఐడిఆర్) నిర్మాణం, సురక్షిత నెట్‌వర్క్ అనుసంధాన నిర్వహణ. లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలు (నవరత్నాలు) అమలు చేయడానికి ఆధార్ ధృవీకరణకు 25-30 శాఖలకు వెబ్‌సేవలను సమకూర్చడమయింది. 2020-21 సంవత్సరంలో మొత్తం 21,04,38,655 లావాదేవీలు, 2021-22 సంవత్సరంలో (28/2/2022 వరకు) మొత్తం 34,50 కోట్ల ఆధార్ లావాదేవీలు ఎకెఎ/ కెవిఎస్ (అథంటికేషన్ సర్వీస్ ఏజెన్సీ, ఇ-కెవైసి సర్వసు ఏజెన్సీ) జరిగాయి.

**5.3. కొనసాగుతున్న ప్రాజెక్టుల నిర్వహణ :** ఎపి రాష్ట్ర, ఎపిఇటి పోర్టల్స్ నిర్వహణ

**5.4. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ (ఎఇబిఎఎస్)**

"డిజిటల్ ఎపి" కార్యక్రమంలో భాగంగా, ఎపిలో నెలకొనివున్న రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయాలు/ఏజెన్సీలకు బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ (బిఎఎస్)ను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇది హెచ్ఓడిలోని, జోనల్ కార్యాలయాలు, ప్రాంతీయ కార్యాలయాలు, జిల్లా కార్యాలయాలు, మండల కార్యాలయాలు, గ్రామ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలకు విస్తరించబడును. అతని/ఆమె బయోమెట్రిక్ (వ్రేలిముద్ర)ను వాడటం ద్వారా ఒక ఉద్యోగి హాజరు నమోదును ప్రతిపాదిత వ్యవస్థ వీలుకల్పిస్తుంది. ఉద్యోగి ఆధార్ సంఖ్యతో యుఐడిఎఐ డేటా బేస్ నిక్షిప్తమైన బయోమెట్రిక్ గుర్తులకు మ్యాచ్ అయితే ఇది ధృవీకరిస్తుంది.

2019 జూన్ 30వ తేదీన, 36 సచివాలయ శాఖలన్నిటిలో బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను అమలు చేయడమవుతుంది. అంతేగాక, 95972 హెచ్ఒడిలలో 86514, 3970 రాష్ట్ర యూనిట్ కార్యాలయాలలో 621, దాదాపు 7000 విద్యా సంస్థలలో ఎఇబిఎఎస్ అమలు చేయడమవుతున్నది. ఒకసారి మిగిలిన రాష్ట్ర యూనిట్ కార్యాలయాలు, 5627 స్వయం ప్రతిపత్తిగల సంస్థలలో 4309 సంస్థలు ప్రధాన పరిపాలన శాఖలో నమోదయితే ఎఇబిఎఎస్ను అమలు చేయాలి.

కోవిడ్-19 ప్రమాణాలను ఆచరణలో ఉంచేందుకు టచ్లెస్ విధానం ఉండేలా చూసేందుకు బయోమెట్రిక్ ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని కూడా ఐటిఇ & సి శాఖ ఏర్పాటుచేసింది.

**6. ఏ.పి. సమాచార సాంకేతిక అకాడమి (ఏపిఐటిఏ)/ జెకెసిలు:**

రాష్ట్రస్థాయితో సామర్థ్య రూపకల్పన కార్యక్రమాలను అందించడం మరియు రాష్ట్రంలో లభ్యంగా ఉన్న ప్రావీణ్యాలు/నైపుణ్యాలు మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని పూరించడమే ఏపిఐటిఏ ప్రధాన ఉద్దేశ్యలుగా ఉన్నాయి.

**ఏపిఐటిఏ ప్రధాన ఉద్దేశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

- పరిశ్రమ సహకారంతో ఐటి ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్తో కోర్సులను అభివృద్ధి చేయడం మరియు అందించడం.
- సిద్ధంగా ఉన్న ఉద్యోగార్హులైన గ్రాడ్యుయేట్లను అందించడంలో పట్టణ, గ్రామీణ విభజనను పూరించడం.
- సామర్థ్య పెంపుదల కార్యక్రమాలలో కన్సల్టెన్సీ సపోర్ట్ను అధించడం
- ఇ-గవర్నెన్స్ ప్రోత్సాహం మరియు అభివృద్ధి కోసం పరిశ్రమ, విద్య మరియు పరిశోధనా సంస్థలతో సహకారం.
- విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్ మరియు అవగాహన వర్క్షాపులు,
- 2 నుండి 3 సంవత్సరాల వ్యవధిలో పరిశ్రమ అకాడమీ కార్యక్రమాలపై శిక్షణ
- పాఠ్యాంశంగా సమగ్ర శిక్షణ
- పరిశ్రమ శిక్షణ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్, ఎంఎన్సిల కోసం ప్లేస్మెంట్ సహాయం
- పరిశ్రమ ద్వారా ఫ్యాకల్టీ ఆధార కార్యక్రమాలు

ఏపిఐటిఏ ఎకడమిక్ రిసోర్స్ సెంటర్ (ఎఆర్సి)ను ఏర్పాటు చేసింది. ఇంజనీరింగ్ మరియు నాన్-ఇంజనీరింగ్ అండర్ గ్రాడ్యుయేట్లను మరియు సమాచార సాంకేతిక & ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఆసక్తి ఉన్న ప్రజలకు సమగ్ర అభ్యసనా అనుభవానికి వీలు కల్పించడమే ఈ కేంద్ర లక్ష్యంగా ఉంది.

ప్రస్తుత పారిశ్రామిక ఆవశ్యకత ఆధారంగా ఏపిఐటిఏ 10 సాంకేతిక మరియు సాంకేతికేతర సర్టిఫైడ్ కోర్సుల కంటే ఎక్కువ కోర్సులలో సుమారు 52,315 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. శాఖ సుమారు 19 ప్లేస్మెంట్ డ్రైవ్స్ను కూడా నిర్వహించింది. ఇందులో 316 మంది కంటే ఎక్కువ ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలలు పాల్గొన్నాయి. ఫలితంగా సగటున రూ.3.6 లక్షల జీతంలో వివిధ ఎంఎన్సిలలో 4,507 ప్లేస్మెంట్ లభించాయి.

ఆంధ్రప్రదేశ్లోని 334 కాలేజ్ల (195 ఇంజనీరింగ్ / పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీలు, 137 డిగ్రీ కాలేజీలు) 35000 మంది విద్యార్థులు, అందులో, ప్రధానంగా టైర్-2, టైర్-3 స్థానాల నుండి 2021 - 2022 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సమాచార, సాంకేతిక సంస్థ యొక్క వెబ్ www.apita.ap.gov.in ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు.

**ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటి**

భారీడిమాండు, ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటి ఆవశ్యకత ఆధారంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ కోసం ఎపిని రాజధానిగా చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించి, విశాఖపట్నంలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్సిటి ఏర్పాటును ప్రారంభించింది.

**వృత్తిపరమైన సేవల ఆధారిత సర్వీసుల నిమిత్తం 2022-23 సంవత్సరానికి రూ.2,10.00 లక్షల మొత్తం బడ్జెటు వ్యయాన్ని కేటాయించింది.**

**7. ఆంధ్రప్రదేశ్ సమాచార నెట్‌వర్క్ సంస్థ : (శాప్‌నెట్)**

శాప్‌నెట్ ఉపగ్రహ సమాచారం మార్పిడి ద్వారా విద్య మరియు మానవ అభివృద్ధి విషయాలను ప్రసారం చేయడానికి 17ఎమ్‌హెచ్2 కు-బ్యాండ్ () కు అనుసంధానం చేసి ఏర్పాటు చేయబడినవి. ఈ ఛానెళ్ళ ద్వారా సమాజంలోని అన్ని కేంద్రాలలో అన్ని వర్గాలకు విద్యారంగం, ఆరోగ్యం , వ్యవసాయ విస్తరణ, మహిళాభివృద్ధి, ఇ-గవర్నెన్స్ గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక బృందాలకు అవగాహన కల్పించడం, కమ్యూనిటి ఇంటర్నెట్ కేంద్రాలు, మానవ వనరుల అభివృద్ధి, దూర శిక్షణ/ సామర్థ్యం పెంపు మరియు ఇండియా డిజిటల్ మొదలగు రంగాలకు సేవలందిస్తోంది.

2022-23 బడ్జెట్ సంవత్సరంలో నవరత్నాలు క్రింద వర్తించే పథకాలన్నింటిపై దృశ్య సంక్షిప్త కథలు మరియు కార్యక్రమాలను రూపొందించేందుకు శాప్‌నెట్ ప్రణాళికలు చేసింది.

విద్యార్థులు మరియు ఆశావాహుల కోసం పోటి పరీక్షల కంటెంట్ అభివృద్ధి & శిక్షణ మెటీరియల్.

- ఈ క్రింది వాటి కోసం ప్రత్యేక కార్యక్రమం:
  - ఎ) విద్యార్థులు
  - బి) ఐటి నిపుణులు
  - సి) ఐటి ఏతర పరిశ్రమ నిపుణుదు
  - డి) ప్రభుత్వ అధికారులు మున్నగువారు.
  - ఇ) ఫ్యాకల్టీ బోధనా నైపుణ్యం పెంపుదల.
- సంబంధిత వినియోగదారుల కోసం ఇ-లెర్నింగ్ శిక్షణ.
- సంబంధిత వినియోగదారుల కోసం పున:శ్చరణ శిక్షణ.
- విద్యార్థుల కోసం విద్య మరియు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్

శాప్‌నెట్ ఆధార వీక్షణత వ్యాప్తిని పెంచడానికి 'మన 'టివి' ఛానెల్ యూట్యాబ్ ద్వారా కార్యక్రములను ప్రసారం చేస్తున్నది. తద్వార గరిష్ట లక్షిత ప్రేక్షకులకు చేరుతూ శాప్‌నెట్ లక్ష్యాలు చేరవేరుతున్నాయి

**2022-23 సంవత్సరానికి మొత్తం బడ్జెటు వ్యయం రూ.3,00.00 లక్షలను కేటాయించనుయింది. అందులో, ఇతర సహాయ గ్రాంటు నిమిత్తం రూ.1,00.00 లక్షలు మరియు మెషినరీ మరియు సామగ్రి కొమగోలు నిమిత్తం రూ.2,00.00 లక్షలు**

**8. ఇ-ప్రగతి ఆథారిటీ**

2021-22 ఆర్థిక సంవత్సరంలో అనేక ప్రభుత్వ డిజిటల్ కీలక పథకాలకు, ప్రభుత్వ శాఖల ప్రాజెక్టులను ఇ-ప్రగతి సహాయ పడుతుంది.

- వైఎస్ఆర్ న్యాయ నేస్తం మరియు సైనిక సంక్షేమ బోర్డు – పథకాల ప్రాసెస్ డిజిటలైజేషన్: వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అప్లికేషన్లు (ఓఎల్ఎంఎస్, పిడిఎంఎస్ & ఇ-పర్మిట్).
- ఎస్ఎస్ఎల్ఆర్ – డాక్యుమెంట్ మేనేజ్ మెంట్ సిస్టమ్.
- ఏపి పోలీసు ఆన్‌లైన్ సర్వీసుల డిజిటలైజేషన్, ఏపి కనెక్ట్ పోర్టల్ మరియు ఏపి రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్.
- ఉన్నత విద్యా శాఖ మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ కోసం అభ్యసన నిర్వహణ వ్యవస్థ.
- వర్క్ ఫ్రం హోంటౌన్ వెబ్ పోర్టల్.
- నవరత్నాలు, కొలమానాలను, మానిఫెస్టో మరియు ఇతర పథకాలను ప్రదర్శించడం ద్వారా హెచ్‌సిఎంల ప్రయోజన పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు – హెచ్‌సిఎం కోర్ డ్యాష్ బోర్డ్ (సిఎంఓ) .

- ఏపి జీవవైవిద్యం – ఏపి ప్రజల జీవవైవిద్యరిజిస్టరు పిడిఆర్, శాఖ వెబ్ పోర్టల్, వర్క్ ఫ్లో ప్రాసెస్ ఆటోమేషన్.
- ఆర్‌బికెల యుడిపి అగ్రిటెక్ (వ్యవసాయ శాఖ) –ఆర్‌బికెల నిర్వహణకు మరియు ఏకైక సమగ్ర టెక్నాలజీ వేదిక క్రింద రైతు సేవలన్నింటినీ ఏకీకృతం చేయడానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంను నివశించడం.
- యుఎన్ అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) కోసం నాలెడ్జ్ మేనేజిమెంట్ పోర్టల్.
- జగనన్న శాశ్వత భూ హక్కు – భూ రక్షణ – టెక్నాలజీ కన్సల్టెన్సీ సేవలను అందించడం
- ఎపిఎస్‌ఎసి హెల్త్ జిఐఎస్ మరియు ఎపిఎస్‌సిహెచ్‌ఇ విద్యా శాఖ కోసం సర్వే & అనాలిటిక్స్
- విద్యా విభాగం – డేటా వెరిఫికేషన్ & ధ్రువీకరణ (డివివి)

2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇ-ప్రగతి ఆథారిటీ యొక్క లక్ష్యం డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇ–గవర్నన్స్ ఆఫ్ డిపార్ట్‌మెంటల్ ప్రాసెస్‌లలో గణనీయమైన పురోగతిని సాధించడం, సాధారణ, మెరుగైన వేగవంతమైన & చౌకైన ప్రత్యేకతలను ఉపయోగించడం ద్వారా పౌర సేవలను సమర్థవంతంగా అందించడం ప్రభుత్వ శాఖ ఐటి ప్రమాణాలు & విధానాలను ఐటి ఇ & సి ద్వారా ప్రకటించబడిన ఉత్తమ అభ్యాసాలను కింది అంశాలలో పని చేసి మరియు ఫలితాలను అందించడానికి కూడా ఉద్దేశించబడుతుంది.

- ఇ–ప్రగతి అథారిటీ యొక్క లక్ష్యం డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇ–గవర్నెన్స్ ఆఫ్ డిపార్ట్‌మెంటల్ ప్రాసెస్‌ల కోసం సాధారణ, మెరుగైన, వేగతవంతమైన & చౌకైన ప్రత్యేకతలను ఉపయోగించడం ద్వారా పౌర సేవలను సమర్థవంతంగా అందించడం.
- ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ ప్రయోజన పథకాల (నవరత్నాలతో సహా) స్థితిపై అన్ని కీలక కొలమానాలను సమగ్రపరచడం ద్వారా హెచ్‌సిఎం యొక్క కోర్ డ్యాష్‌బోర్డును అభివృద్ధి చేయడం & నిర్వహించడం.
- ప్రభుత్వ శాఖలు ఐటి ప్రమాణాలు & విధానాలను ఐటి ఇ & సి ద్వారా ప్రకటించబడిన ఉత్తమ అభ్యాసాలను పాటించడంలో సహాయపడటం.
- డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ కోసం శాఖలకు వ్యయ ప్రభావక పరిష్కారాలు.
- రాష్ట్ర స్థాయి ప్రోగ్రామ్‌లు / ప్రాజెక్ట్‌ల డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ & ఇ–గవర్నెన్స్ అమలు.
- పౌరుల ప్రయోజనం కోసం డిపార్ట్‌మెంటల్ సేవల అభివృద్ధి ఏకీకరణ & డెలివరీకి వీలు కల్పించడం.
- కన్సల్టింగ్ సేవల శాఖలకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బిజినెస్ అనాలిసిస్, టెక్నికల్ కన్సల్టెన్సీ & క్వాలిటీ అష్యూరెన్స్ టెస్టింగ్ సర్వీసెస్‌లు.
- శాఖలు తమ వెబ్‌సైట్‌లను అలాగే సోషల్ మీడియా టెక్నాలజీ ప్లాట్‌ఫారంలను ప్రమాణీకరించడానికి మరియు మెరుగుపరచడానికి సహాయాన్ని అందించడం.
- శాఖలకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు / అప్లికేషన్‌లపై శిక్షణలు.

**మొత్తం బడ్జెట్ వ్యయం 2022-23 సంవత్సరానికి రూ.18,78.53 లక్షలు కేటాయించడమయింది. ఇందులో రూ.9,44.91 లక్షల జీతాలు నిమిత్తం సహాయ గ్రాంటు మరియు ఇతర్ గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూ.9,33.62 లక్షలు. ఇతర సహాయక గ్రాంటులు చేరి ఉన్నాయి.**

**9. ఎపి ఎలక్ట్రానిక్స్ & ఐటి ఏజన్సీ (ఎపిఇఐటిఏ)**

ఎలక్ట్రానిక్స్ మాన్యుప్యాక్చరింగ్ మరియు ఐటి/ఐటిఇఎస్ రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఈ సొసైటీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. సొసైటీ మరొక లక్ష్యం గణనీయమైన మొత్తంలో పెట్టుబడిని ఆకర్షించేలా చూడటం.

**లక్ష్యాలు :**

- బ్లూప్రింట్ పత్రంలో ఉద్దేశించిన విధంగా ఎలక్ట్రానిక్స్ & ఐటి ప్రమోషన్‌కు సంబంధిచిన విధానాలను సృష్టించడం.
- పై విధానాలను అమలు చేయడానికి నిర్వహణ మార్గదర్శకాలను సృష్టించడం.
- రాష్ట్రంలో స్థాపించాల్సిన ఐటిఐఆర్‌ల కోసం భారత ప్రభుత్వం క్లియరెన్స్ పొందటానికి చర్యలు తీసుకోవడం.
- ఎలక్ట్రానిక్ ఉత్పాదక విభాగాలను స్థాపించే సామర్థ్యాన్ని అన్వేషించడం మరియు రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ తయారీ సమూహాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయడం.
- వ్యూహాత్మకంగా ఎంచుకున్న ప్రదేశాలలో మెగా ఐటి హబ్ మరియు ఐటి హబ్‌లను స్థాపించడానికి బ్లూ ప్రింట్‌లను రూపొందించడం.

- ఐటి హబ్‌లు / ఇఎంసి లే అవుట్‌ల వరకు మరియు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలను అందించడానికి లే అవుట్లలో నీరు, రోడ్లు, విద్యుత్తు, టెలికాం బ్యాండ్ విడ్త్ వంటి భౌతిక మౌలిక సదుపాయాలను సమకూర్చడం.
- కేంద్ర ప్రభుత్వం నుండి బాహ్య మౌలిక సదుపాయాలను అందించే నిమిత్తం నిర్దిష్ట నిధులతో ఐటి పెట్టుబడి ప్రాంతాలను / ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లను అభివృద్ధి చేయడం కొత్త పథకం క్రింద రాష్ట్ర వాటా కోసం బడ్జెట్ కేటాయింపు చేయడమయింది.

రాష్ట్రంలో అంతర్గత పెట్టుబడులు ప్రోత్సహించడం కోసం, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడం మరియు పెద్ద ఎత్తున ఉపాధిని కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021-2024 ఎ.పి. ఎలక్ట్రానిక్స్ పాలసీ మరియు 2021-2024 ఎ.పి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పాలసీని జారీ చేసింది. వీటిని సౌభ్రాతృత్వంతో పెట్టుబడిదారులు స్వాగతించారు.

ప్రభుత్వం, 2021, డిసెంబరు 23వ తేదీన వై.ఎస్.ఆర్. జిల్లా కొప్పర్తిలో వైఎస్ఆర్ ఇఎంసిని ప్రారంభించింది. దీనిని 500 ఎకరాల విస్తీర్ణంలో ఇఎంసి 2.0 పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఆమోదించింది. 8,000 కోట్ల కంటే ఎక్కువ సామర్థ్యంతో మరియు 25,000 కంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పనతో అత్యుత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తుంది. ఇప్పటికే అనేక కంపెనీలు ఆశక్తి కనబరిచాయి. 660 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో మరియు 8,912 మందికి పైగా వ్యక్తిగత ఉపాధి కల్పనతో తమ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి.

రాష్ట్రంలో ఐటి / ఐటిఇఎస్‌లలో 2019-2020లో దాదాపు 35,940 మంది, 2020-2021 లో 40,717 మంది మరియు 2021-2022 (2021, డిసెంబరు వరకు) దాదాపు 45,474 మందికి ఉపాధిని కల్పించారు.

ఐటి / ఐటిఇఎస్ రంగంలో మహిళల ఉపాధి శాతం 2019-2020లో 35.2% నుండి 2020-21 నాటికి 36.2% నికి పెరుగుదల ఉన్నదని గమనించడమైనది.

ఐటి రంగం క్రింద 10 పెట్టుబడి ప్రతిపాదనలు ఉన్నాయి 2 నుండి 5 సంవత్సరాల కాలక్రమంలో ఇవి ఎక్కువ పెట్టుబడితో 20,000 ఉద్యోగాల కల్పనతో ముందస్తు ప్రారంభదశలో ఉన్నాయి. తదుపరి 3 సంవత్సరాల కాలక్రమంలో ఇఎస్‌డిఎం రంగం క్రింద 15 పెట్టుబడి ప్రతిపాదనలు రూ.4800 కోట్ల పైబడి పెట్టుబడితో 35,000 ఉద్యోగాల కల్పనతో అమలు ప్రారంభ దశలో ఉన్నాయి.

